

హైదరాబాద్ వార్త



# ప్రజావాణికి పోటెత్తిన జనం

**కిలోమీటర్లమేర బారులు.. ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన పోలీసులు**

**బేగంపేట్, సోమాజిగూడ రహదారిపై రాకపోకలకు అంతరాయం**

హైదరాబాద్, డిసెబరు 15,ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి భారీ స్పందన వస్తుంది. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఈనిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో వినతులు ఇవ్వడానికి తెలంగాణ నలుమూలల నుంచి ప్రజలు భారీగాతరలివచ్చారు. ఉదయం 5గంటలకే ప్రజాభవన్ ముందు క్యూకట్టారు. ఈక్యోలైను తొమ్మిది గంటలకల్లా రెండు కిలోమీటర్లకుపైగా పెరిగిపోయింది. దీంతో బేగంపేట్ నరపాంతంలో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. వృద్దులు, యువకులు, మహిళలు, వికాలంగులు పెద్దసంఖ్యలో ప్రజావాణికి వచ్చారు. ఫించన్ రావడం లేదని, రెండు పడకల గదుల ఇళ్లు మంజూరు చేయలేదని, ఉద్యోగాల నోటిఫికేషన్ వేయాలని,వాహనాల పన్నును తగ్గించాలని ఇలా పలు సమస్యలతో దరఖాస్తులు ప్రజావాణికి వచ్చాయి. భర్త చనిపోవడంతో కుటుంబం వీధినపడిందని,ప్రభుత్వం ఆదుకోవాలని ఓమహిళ తన ముగ్గరు పిల్లలను తీసుకుని ప్రజాభవన్‌కు వచ్చింది.2008 డిఎస్సీలో ఎంపికైన ఉద్యోగం ఇవ్వలేదని కోర్టు ఆదేశాలు జారీ చేసినా ,గత ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదని కొంతమంది అభ్యర్థులు తెలిపారు. విద్యుత్‌శాఖలో ఉన్న ఆర్టీజన్లను పర్మినెంట్ చేయాలని మరికొంతమంది అభ్యర్థులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఇలా ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో ప్రజావాణికి తరలిరావడంతో సోమాజిగూడ ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు వాహనాలను క్రమబద్ధకరించారు.



సోమాజీగూడ చౌరస్తా నుంచి బేగంపేట వైపు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ జాంతో ఆగిపోయిన వాహనాలు

# బెంబేలెత్తిస్తున్న భౌభౌలు

**దాడిచేస్తున్నాయ్.. కరుస్తున్నాయ్**

**నగర వీధుల్లో కుక్కల స్వైర్య విహారం**

**ఫిర్యాదు చేస్తే తెల్లారే పట్టుకుంటున్నట్లు మెసేజ్**

**రికార్డుల్లోనే నియంత్రణ ఆపరేషన్లు**

**సామాన్య ప్రజలకు తప్పని తిప్పలు**



హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త : హైదరాబాద్ మహానగరంలో కుక్కలు బెంబేలెత్తిస్తున్నాయి. తమ కాలనీలో కుక్కలు చాలా ఇబ్బందులు పెడుతున్నాయి.. కుక్కలను పట్టుకుని వెళ్లాలంటూ జిహెచ్ఎంసి కాల్‌సెంటర్‌కు ఫోన్ చేస్తే స్పందన ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని నగర వాసులు అంటున్నారు. తాజాగా గురువారం రాత్రి దిల్‌షుఖ్‌నగర్‌లో అపార్ట్ మెంట్ ముందు ఆడుకుంటున్న నలుగురు చిన్నారులను వెంబడించగా అందులోని ఓచిన్నారిపై దాడిచేశాయి. అలాగే నిజాంపేట్‌లో ఏడాది బాలుడిపై దాడి చేశాయి. ఇలా కాలనీల్లో బస్తీల్లో కుక్కల స్వైర్యవిహారం చేస్తున్నాయి. జిహెచ్ఎంసి అధికారులకు చేస్తే మరుసటి రోజు కుక్కలను పట్టుకుని వెళ్లామని సమాచారం మొబైల్‌కు సమాచారం అందిస్తున్నారు. దీంతో చాలా మంది ఫిర్యాదు చేయడం మానేసారు. ఒకసారికాదు.. రెండు సార్లు కాదు.. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. ఒకటే సమాచారం. మీ కాలనీలో నాలుగు కుక్కలను పట్టుకుని వెళ్లామంటూ ఎస్ఎంఎస్ ప్రత్యక్ష్యమవుతుంది. అసలు ఆ ప్రాంతానికి కనీసం కుక్కలను తీసుకుని వెళ్లేందుకు వాహనం కనిపించదు...కానీ కుక్కలను పట్టుకుని వెళ్లినట్లు సమాచారం ఇస్తారు.

**నియంత్రణ ఒక్కటే మార్గం..** కుక్కలకు సంబంధించిన నియంత్రణ ఒక్కటే మార్గం. కానీ ఆ నియ ంత్రణ సక్రమంగా లేకపోవడంతో ఈ సమస్య ఎదురవుతుంది. కుక్కల నియంత్రణ ఆపరేషన్‌లు చేస్తున్నామంటూ భారీగా లెక్కలు చెప్తూ నిధులను ఖర్చు చేస్తున్నారు. కానీ ఫలితం లేదు. ముఖ్యంగా వీటి ప్రత్యేకమైన లెక్కలంటూ లేకపోవడం, ప్రశ్నించే పరిస్థితి లేకపోవడంతో నిధులు భారీగా ఖర్చు అవుతున్నాయి. మహానగర పాలక సంస్థ పరిధిలో కుక్కలను పట్టుకోవడం, వాటికి శస్త్ర చికిత్సలు చేయడం కోసం పెద్ద యంత్రాంగం ఉంది. దీనికి కోట్లాది రూపాయల బడ్జెట్ కేటాయించడంతో పాటు కుక్కలను నియంత్రించేందుకు ప్రతి సర్కిల్‌లో వెటర్నరీ అధికారితో పాటు సిబ్బంది సైతం ఉన్నారు. ఫోన్ చేసిన తరువాత వచ్చి కుక్కలను పట్టుకుని వెళ్లేవారు, కానీ ఇప్పుడు ఎస్ఎంఎస్ పంపుతున్నారు. వాస్తవంగా మాత్రం ఒక్క కుక్కను పట్టుకున్న సంఘటన గానీ, నియంత్రణ చేసిన సంఘటనలు గానీ కనిపించడం లేదు. అయితే ఈ వీధి కుక్కలను పట్టుకోవడం, వారికి ఆపరేషన్లు, మందులు, వారం రోజుల పాటు ఆహారం, ఇలా అన్నింటికి కలిపి భారీగానే నిధులను జిహెచ్ఎంసి వెచ్చిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల లో కలిపి 75వేలకు పైగా కుక్కకాట్లు నమోదు అవుతున్నాయి. అంటే ప్రతి 100మందిలో ఒకరు కుక్కకాటుకు గురౌతున్నారు. ప్రతి యేడాది ఈ కాటుగురయ్యేవారితో పాటు మృత్యువాత పడేవారి సంఖ్య కూడా పెరుగుతుంది. అధికారుల లెక్కల ప్రకారం ప్రతి సంవత్సరం సరాసరి 50వేలు మాత్రమేనంటున్నారు. కానీ ప్రైవేటు ఆసుపత్రులలో 20-30వేల వరకు నమోదును లెక్కలోకి తీసుకోవడం లేదు. వెటర్నరీ విభాగంలో అవినీతి పెరిగిపోవడంతో కుక్కల నిధుల నీళ్లల ఖర్చు అవుతున్నాయి, మరోవైపు సామాన్య ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.

**బాలుడుపై కుక్క దాడి.. గాయాలు**

ఎల్‌బినగర్.. వీధిలో ఆడుకుంటున్న ఓ బాలుడుపై కుక్క దాడి చేసింది. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గడ్డిఅన్నారం డివిజన్ పి అండ్ టి కాలనీ శాంతినగర్లో ఐదు సంవత్సరాల వయసు గల బిట్టు అనే బాలుడు ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. ముగ్గురు పిల్లలు ఆడుకుంటుండగా వీధి కుక్కలు వెంటపడి అపార్ట్మెంట్ లోపటికి వచ్చి బిట్టుపై దాడి చేసి గాయపరిచాయి. కుక్క బిట్టుపై దాడి చేస్తుండగా గమనించిన తల్లిదండ్రులు అడ్డుకోవడంతో బాలులపై దాడి చేస్తున్న వీధి కుక్కలు పారిపోయాయి. గాయాలతో ఉన్న బాలుడు బిట్టుని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటన దృశ్యాలు సీసీటీవీలో నమోదు అయ్యాయి.





**గాయాలతో ఉన్న బిట్టు.. బిట్టు తొడకు కుక్క కాట్లు**



**పోలీసు అధికారిగా**

# ఏడేళ్ల బాలుడు

హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త: పోలీసు అధికారి కావాలనే ఏడేళ్ల బాలుడి కోరికను బంజారాహిల్స్ పోలీసులు తీర్చారు. ఆబాలుడు క్యాన్సర్ బాధపడున్నాడని మేక్ ఎ విష్ ఫౌండేషన్ ద్వారా తెలుసుకుని బాలుడిని సంతోషపరిచారు. గుంటూరుకు చెందిన మోహన్ సాయి గతేడాది క్యాన్సర్ బారిన పడ్డారు. అప్పటి నుంచి హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆచిన్నారికి పోలీస్ కావాలేనే కోరిక ఉందని ఆస్పత్రి సిబ్బంది తెలుసుకుని మేక్ ఏ విష్ ఫౌండేషన్ సభ్యులను సంప్రదించి ఆచిన్నారిని బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడి సిబ్బంది చిన్నారికి సాదరంగా ఆహ్వానించి పోలీస్ అధికారిగా సీట్లో కూర్చోబెట్టారు. బంజారాహిల్స్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జాకీర్ హుస్సేన్ చిన్నారికి పోలీసు గౌరవం వందనం చేశారు. మోహన్‌సాయి నుంచి కూడా గౌరవ వందనం స్వీరించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో జరిగే పనివిధానం గురించి వివరించి బహుమతులు అందజేశారు.

## వైభవంగా ప్రారంభమైన భ్రమరాంబదేవి సమేత చెన్న మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



చార్మినార్, డిసెంబరు 15 ప్రభాతవార్త : పాతబస్తీ చాంద్రయణగుట్ట కేశవగిరిలోని శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు జరగనున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబదేవి సమేత శ్రీ చెన్న మల్ల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు శు క్రవారం నుంచి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాలయంలో శు క్రవారం శీ చెన్న మల్ల్లిఖార్జున స్వామి భ్రమరాంబ దేవి సు ప్రభాత సేవ,గణపతి పూజ,16వ తేదీన వాస్తు హోమం,రుద్ర హోమం,మూర్తి హోమం,మూల మంత్ర హోమములు జరిగాయి.17వ తేదీ ఆదివారం రుద్ర హోమం, పూర్ణహుతి, బలిహరణ,అన్న ప్రసాద వితరణ, సాయంత్రం 5 గంటలకు శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి కళ్యాణం అనంతరం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబదేవి సమేత శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు జరగనున్నాయని ఆలయం నిర్వాహకులు కోటి అనిల్ కుమార్,కోటి హరీష్ కుమార్‌లు తెలిపారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేసే ఆలోచనలో ప్రభుత్వం

**పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క హామీ**



రాష్ట్ర మంత్రి సీతక్కను సత్కరిస్తున్న కెకెసి నాయకులు

సైఫాబాద్, డిసెంబరు 15 ప్రభాత వార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచితంగా బస్ ప్రయాణం కల్పించిన నేపథ్యంలో ఆటో డ్రైవర్లు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రాష్ట్ర పంచాయి తీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని, ఏ ఒక్క వర్గంకు అన్యాయం జరగనీయబోమని కొద్ది రోజుల వరకు ఓపిక పట్టమని ఆమెను కలిసిన ఆటో డ్రైవర్లకు ధైర్యం చెప్పారు. ఈ మేరకు శుక్రవారం అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) ప్రతినిధి బృందం, ఆటో డ్రైవర్లు సీతక్కను కలిసి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల చెందిన ఆటో సంఘం వారు చెప్పె మాటలు నమ్మి తొందరపడవద్దని, తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏఒక్కరోజుకూడా ఆటో డ్రైవర్ల సమస్యల గురించి ఆలోచించిన దాఖలాలు లేవని ఆమె చెప్పారు. నూతన ప్రభుత్వం ఏర్పడి నిండా 15 రోజులు కూడా కాలేదని, అప్పుడే విమర్శలు చేయడం సమంజసం కాదని, అపోజిషన్ వారిలో ఉచ్చులో ఆటో డ్రైవర్లు పడవద్దని ఆమె సూచించారు. మంత్రిని కలిసిన వారిలో కెకెసి రాష్ట్ర ఛైర్మన్ కౌశల్ సమీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి సంపత్‌రెడ్డి, ఆటో విభాగం అధ్యక్షుడు బాలరాజ్, కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్, నాయకులు హన్మంత్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థులు సమస్యలను పరిష్కరించాలి



ఉప ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎ.రాజేశ్వర్‌యాదవ్

సైఫాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త: రాష్ట్రంలో బిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం రాజేశ్వర్‌యాదవ్ ఉప ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిసి విద్యార్థుల ఫీజుల రీయంబర్స్‌మెంట్ డబ్బులను విడుదల చేయాలని, ఇంజనీరింగ్ విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, డిగ్రీ, పిజి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు పోటి పరీక్షలకు హాజరయ్యేందుకు ఉచితంగా కోచింగ్‌లు ఇవ్వాలని, బిసి స్టడి సర్కిల్స్‌కు బడ్జెట్‌ను 1500 కోట్లకు పెంచాలని, అలాగే పెరిగిన ధరలు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల రేట్లను పెంచాలని కోరారు. ఉప ముఖ్యమంత్రిని కలసిన వారిలో సంఘం నాయకులు పూసల సత్యనారాయణ, లక్ష్మయ్య, నగేష్, సాయిరాహుల్ ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాగంటి గోపినాథ్ శుక్రవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజలో యూసఫ్‌గూడ కార్పోరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బి.రాజ్ కుమార్ పటేల్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లక్ష్మీనరసింహా నగర్‌లోని మహంకాళి దేవాలయ ప్రాంగణంలో యూసఫ్‌గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పీజెఆర్, పివిఆర్ యువసేన అధ్యక్షులు ఐలపాక సతీష్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్.సంతోష్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదిర్శ ఐలపాక నర్సింగ్ దాస్, డివిజన్ స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఆటోడ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం**

## పరిష్కరించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం

**హెచ్చరించిన తెలంగాణ స్టేట్ ఆటో అండ్ టాక్సీ డ్రైవర్స్ యూనియన్ ▼ ఉద్యమ కార్యాచరణ ప్రకటన**



వివరాలు వెల్లడిస్తున్న బిపిటిఎంఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఆల్లూరి రవిశంకర్, నందకిషోర్, పెంటయ్యగౌడ్ తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త: ఆటో డ్రైవర్ల ఉపాధిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని బిఎంఎస్ అనుబంధ తెలంగాణ స్టేట్ ఆటో అండ్ టాక్సీ డ్రైవర్స్‌యూనియన్ డిమాండ్ చేసింది. ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని బిఎంఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిపిటిఎంఎం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నందకిషోర్, బి.పెంటయ్యగౌడ్, గ్రేటర్ ఆటో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ మూదిరాజ్, ఎస్.కిషన్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగా ఆటోడ్రైవర్ల సమస్యల సాధన కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు వివరించారు. నేటి నుంచి ఉద్యమబాట పట్టబోతున్నట్లు వివరించారు. డిసెంబరు 16,17 తేదీల్లో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలకు వినతిపత్రాలివ్వాలని, 18న మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించి ఎమ్మార్వోలకు, 19న జిల్లా కలెక్టర్‌లకు 20న ఆర్టీసీ డిపో మేనేజర్‌లకు వినతిపత్రాలివ్వాలని, యూనియన్ సమావేశాలు నిర్వహించాలని, 21న జిల్లా కేంద్రాల్లో ప్రజాప్రతినిధులను కలువబోతున్నట్లు వివరించారు. అనంతరం కార్మిక సంఘాతో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు. ఆయా విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆటో సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ ఉపాధ్యక్షుడు ఎండి.హబీబ్, ప్రధాన కార్యదర్శి వి.సమ్మయ్య యాదవ్, సంఘటన కార్యదర్శి ఇ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కార్మికుల పక్షానే**

## ఎర్రజెండా ఎప్పటికి ఉంటుంది

**సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త: కార్మికుల పక్షానే ఎర్రజెండా ఉంటుందని, వారి హక్కుల సాధనకై పోరాడుతుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సాంబశివరావును సత్కరించే కార్యక్రమం విఎస్టీక్రాస్‌రోడ్స్, టిఎస్ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షుడు ఎస్.బాబు అధ్యక్షతన జరిగింది. తొలుత విద్యానగర్ చౌరస్తాలో కూనంనేని సాంబశివరావుకు స్వాగతం పలుకగా వందలాది మంది ఆర్టీసి కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ సమ్మెలు, ధర్నాలు, ర్యాలీలు నిషేధించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని కార్మికుల హక్కులను హరించివేసిందని మండిపడ్డారు. నియంతృత్వంతో కార్మికుల హక్కులను కాలరాసే ఏ ప్రభుత్వం మనుగడ కొనసాగించదని, అందుకే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కార్మికవర్గం, ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆర్టీసి కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం తనకు తెలుసనని, అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టీసి కార్మికుల సమస్యలను లేవనెత్తి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

సభలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈ.వెంకన్న, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.వెంకట్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శులు ఎం.డి.అహ్మద్ ఆలీ, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, నేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఉప ప్రధాన కార్యదర్శి కె.పద్మాకర్, ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు విఎస్.బోస్, ఉపాధ్యక్షుడు అరుణకుమారి, కార్యదర్శులు కెఎస్.రెడ్డి, మంగజ్యోతి, బి.జ్యోతి, నేతలు ఎం.ఎ.మజీద్, రమేశ్, శ్రీనివాస్, పాపయ్యగౌడ్, బి.వెంకటయ్య, జీడీ.ప్రసాద్‌రెడ్డి, చంద్రమౌళి, తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న కాలనీల ప్రతినిధులు

అడ్డగుట్ట, డిసెంబర్ 15 ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సనత్ నగర్ నియోజకవర్గం కనీ, వినీ, ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గం మ్మెల్యేగా 3వ సారి బారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శుక్రవారం గ్రేటర్ పరిధిలోని వివిధ ప్రాంతాల నాయకులు,కార్యకర్తలు, సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని ఆయా కాలనీల ప్రతినిధులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిజీ రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రవీణ్, సంజయ్,గోపాల్, నవీన్‌షా, దీపక్, సృతి, జగదీశ్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీని మరింత బలోపేతం చేస్తాం : మురళీధర్ రావ్

కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త: బిజెపి పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలకు అందుబాటులో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని జాతీయ నాయకుడు మురళీధర్ రావ్ తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ 4వ వార్డు ఎల్ఐసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి జాతీయ నేత రాములు, నాయకులు ఆకుల నాగేశ్, కొంతం నరేశ్ పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి

గోషామహల్, డిసెంబర్ 15ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగా పదవి భాధ్యతలు చేపట్టిన దామోదర్ రాజా నర్సింహ్మాను గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి మర్యాద పూర్వకంగా కలిసి బొకె అందచేశారు.

## ఫుట్‌బాల్ గ్రౌండ్ పౌరులకు అందుబాటులోకి తెస్తాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, డిసెంబరు 15 ప్రభాతవార్త: ఓల్డ్ అల్వాల్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వానికి చెందిన గ్రౌండ్ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంపై లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ నేతృత్వంలో పలువురు ఎమ్మెల్యేను కలవడం జరిగింది. గ్రౌండ్ విషయమై ఎమ్మెల్యే జోనల్ కమీషనర్‌తో చర్చించారు. తక్షణం గ్రౌండ్‌ను పౌరులు అవసరాలకు అనుగుణంగా స్వాధీన పరుచుకోవాలని కోరారు. ప్రభుత్వానికి చెందిన గ్రౌండ్‌లోకి ప్రజలను రానీయకుండా ప్రైవేటు వ్యక్తలు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో జరిగిన పరిణామాలకు సంబంధించి నివేదిక ఇవ్వాలని ఆయన కోరారు. ఫుట్‌బాల్ గ్రౌండ్ సమస్యకు సంబంధించి అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకుంటే స్థానికులుతో కలిసి ఆందోళనకు దిగుతామని శ్రీనివాస్ వర్మ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రవీందర్, రాములు, నవీన్, నరసింహ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




రెజిమెంటల్ బజార్‌లో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి నేత శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 15 ప్రభాతవార్త: క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్‌లో శుక్రవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో కంటోన్మెంట్ బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరవర్ధన్ గౌడ్, మహిళా నాయకురాళ్లు మహాలక్ష్మీ, మాలతి పాల్గొన్నారు.

## జహింగీర్ పీర్ల దర్గాను దర్శించుకున్న జంపనప్రతాప్



కంటోన్మెంట్, డిసెంబర్ 15 ప్రభాతవార్త: కులమతాలకు అతీతంగా జహింగీర్ పీర్ల పీర్ల దర్గాను దర్శించుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపనప్రతాప్ తెలిపారు. శుక్రవారం జంహిగీర్ పీర్ల దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దర్గాను దర్శించుకోవడం ఆణవాయితీగా జరుగుతుందన్నారు. మంచి జరుగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి విఆర్ ఆసుపత్రి ఎండి నంద కిషోర్, నాయకులు విశ్వనాథ్, ప్రభాకర్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో మాగంటి గోపినాథ్




ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : న్యూ గ్రేస్ మినిస్ట్రీస్‌వారు నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపినాథ్, వర్తమానికులు డాక్టర్ ప్రసాద్ పాల్ విచ్చేశారు. పాస్టర్ డేనియల్, బాబురావు, అశోక్, మార్తాదాస్, చర్చి యూత్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జోసెఫ్ నాగేశ్వరరావు, నాయకులు ఎన్.విజయ కుమార్, విజయసింహా రెడ్డి, ఫయాజ్ ఖాన్, ఏడి మధు, రాకేస్ క్రిస్టఫర్, ఫ్రాంక్లిన్, రహమత్, వసంతరావు, బైర్ రమేష్, బాబా నాయక్ దేవమణి, రజియా, ప్రశాంత్, సరళ, సూర్యకళ, సంతోషి, శశిరేఖ, ఆరుద్ర, స్వాతి, కుమారి, పద్మ, మన్సూర్ మురళి రమేష్ నాయక్, గౌస్ భాయ్, శివకుమార్ గుప్తా, బంజారా నగర్ యాదయ్య, రజ్వీ, పాస్టర్ శిరోమణి బ్రదర్ ఆనంద్, ఇర్ఫాన్ అబ్బు, యాదన్న, ముక్రం, ఖలీల్, రజాక్ అనేక మంది దైవజనుల సంఘస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి




వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 15, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో సర్ధార్ పటేల్ చేసిన కృషి అపూర్వమని అన్నారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే కాకుండా ప్రస్తుత రోజుల్లో కూడా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలకై కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీజెవైఎం స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి, శంకర్‌రెడ్డి, వినయ్, ఫణీంద్ర, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనాయక్ మృతికి కారణమైన ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

సైఫాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లాలో ఒక గిరిజనన వ్యక్తి లాకప్‌డెత్‌కు కారణమైన ఎస్ఐని తక్షణమే విధుల నుంచి తొలగించి, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (డిబిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఇటికాల గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో ఈ లాకప్ డెత్‌పైన ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయితీలోని పాలెం తండాకు చెందిన సూర్యనాయక్ అనే గిరిజనుడిని ఒక సివిల్ కేసు వివాదంలో పోలీస్‌స్టేషన్‌కు పిలిపించిన ఎస్ఐ సతీష్‌రెడ్డి అధికారం, అహంకారంతో విచక్షణారహితంగా కొట్టడంతో అతను స్పృహ కోల్పోయారని ఆరోపించారు. దీంతో గిరిజనుడిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సూర్యనాయక్ మృతి చెందారని వైద్యులు తెలిపారని ఆయన చెప్పారు. గిరిజనుడు మృతి చెందడానికి ఎస్ఐ కారణమని తక్షణమే అతన్ని సర్వీస్ నుంచి తొలగించి, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత, గిరిజనులు కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గణేష్ హెచ్చరించారు.

## విద్యార్థులు అన్ని విషయాలపై అవగాహన కలిగి ప్రపంచస్థాయికి ఎదగాలి

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి సూచన




సైఫాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త: విద్యార్థులు అన్ని విషయాలపైన అవగాహన కలిగియుండి ప్రపంచస్థాయికి ఎదగాలని, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి భారత భావి పౌరులని విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (డిబిఎస్ఎఫ్) రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్‌గా సి.హెచ్.శివసాయితేజను నియమించి, నియామకపత్రాన్ని అందజేసిన సందర్భంగా వడ్లమూరి మాట్లాడారు. పోటి ప్రపంచంలో విజ్ఞానంతో కూడిన చైతన్యంను కలిగియుండాలని, విద్యార్థి, యువజనులు రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ విద్యార్థి, యువజన నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లనే బిఆర్ఎస్ సర్కార్‌ను ప్రజలు కూల్చడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాలకులు రాజ్యాంగం కల్పించిన హక్కు లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, రాంచందర్, కరుణాకర్, నిహార్, విజయ్ పాల్గొన్నారు.

## ఒయులో ఇండియా స్టార్టప్ ఫెస్ట్



ఇండియా స్టార్టప్ ఫెస్ట్ వాల్ పోస్టర్‌ను ప్రారంభిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్, రిజిస్టార్ ప్రొ.లక్ష్మినారాయణ

తార్నాక, డిసెంబర్ 15 ప్రభాతవార్త: విద్యార్థులను స్టార్టప్‌లు ప్రారంభించే వారిగా తీర్చిదిద్దేందుకు రానున్న ఫిబ్రవరిలో ఉస్మానియా యూనివర్సిటీలో ఇండియా స్టార్టప్ పెస్ట్ 24ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంభందించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్, రిజిస్టార్ ప్రొ.లక్ష్మినారాయణ ఇతర ప్రొఫెసర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించి, సరైన వాతావరణం నెలకోల్పేందుకు ఇండియా స్టార్టఫ్ ఫౌండేషన్ (ఐఎస్ఎఫ్) ఉస్మానియా ఫౌండేషన్(ఎఫ్) చేతులు కలుస్తాయని చెప్పారు. ఒ.యూలో నిర్వహించనున్న ఈ ఫెస్ట్‌లో ప్రముఖ వక్తలు, పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడి దారులు ఒకే వేదికపైకి వస్తారని వెల్లడించారు. ఒఫెఫ్, ఐఎస్ఎఫ్ మధ్య సంబందాల ద్వార విద్యార్థులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ వ్యస్థాపకులు డా. జేహెచ్ చౌదరి, ఓఫ్ డైరెక్టర్ డా.విజయ్ దేవరకొండ, టిఐఈ గ్రాడ్ చైర్మన్ భానుప్రకాష్ తధితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను పరామర్శించిన ఉద్యమ నేత



అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమనేత ఆర్వీ మహేందర్ కుమార్ యశోధ ఆసుపత్రిలో కలిసి పరామర్శించారు. కెసిఆర్ తొందరంగా కొలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని భగవంతునికి కోరుకున్నట్లు చెప్పారు.

## 22నుంచి 24వరకు 'హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్'

హైదరాబాద్, డిసెంబరు 15,ప్రభాతవార్త: డిసెంబరు 22నుంచి 24వరకు హైటెక్స్‌లో మూడురోజులపాటు "హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్ "ను నిర్వహించనున్నట్లు నిర్వాహాకులు తెలిపారు. ఈమేరకు గురువారం హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెడ్ శ్రీకాంత్ టిజి కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, జీవనశైలి, పోషకాహారం, అభిరుచులు అనే నాలుగు కీలకరంగాలపై దృష్టిపెట్టం కోసం ఈఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు. 100కు పైగా స్టాళ్లలో చిన్నారులకు ఉపయోగపడే అనేక ఉత్పత్తులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈఎగ్జిబిషన్ లో పిల్లలను ఆకట్టుకునే గేమ్స్‌లు, ఇంటరాక్టింగ్ వర్క్‌షాప్‌లు, ఉత్సాహభరితమైన కళలు, క్రాఫ్ట్, ఉల్లాసమైన రోల్‌ప్లేలు, సరదా రైడ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ఖగోళ త్రీడీ థియేటర్, డైనోసర్ మూవి, బిల్డింగ్‌శాంటా, కాన్వాస్ పెయింటింగ్ ఫ్లూయిడ్ ఆర్ట్, డాట్ మండల వర్క్‌షాప్‌లు, స్పిన్‌ఆర్ట్ పెయింటింగ్ వంటివి చిన్నారులకు సిద్దంగా ఉంచుతున్నామన్నారు. కావున విద్యార్థులు, తలిదండ్రులు అధికసంఖ్యలో హాజరై విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మనస్విని బండి, స్మిత చౌదరి కంకణాల, డాక్టర్ గద్దె జీవని, అఖిల భూపతిరాజు, డాక్టర్ నరేంద్రరామ్, అరుణ్‌కుమార్, మాన్య మధుసూధన్, ప్రగ్యా నయాన్ తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీకాంత్‌టిజి తదితరులు



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.రమణ తదితరులు

## మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని అంశాలను పరిష్కరిస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త: రాష్ట్రంలో చేతివృత్తిదారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.రమణ, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కృష్ణస్వామిగౌడ్ తదితరులు మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వానికి సహకరిస్తే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రిని ఎం.వి.రమణ కోరారు. మంత్రిని కలిసిన వారిలో క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాళ్ళబండి కుమారస్వామి, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇ.సాయిలు, రజకవృత్తిదారుల సంఘం హైదరాబాద్ కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందనగర్ బస్తీవాసుల ఇళ్లను కూల్చకుండా చూస్తా

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానందనగర్ బస్తీవాసుల ఇళ్లను కూల్చకుండా చూడాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు శుక్రవారం బస్తీవాసులు వినతిపత్రాన్ని అందించారు. బస్తీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లమ్, ఎం.బి.కృష్ణ మాట్లాడారు. 70 సంవత్సరాల కుపైగా బస్తీలో 23 దళిత కుటుంబాలు కూలి పనిచేసుకుంటూ జీవిస్తున్నారని, విద్యుత్తు, వాటర్ బిల్లులు కూడా చెల్లిస్తున్నామని, కానీ 2022 సంవత్సరంలో నిర్మించిన శతాబ్ది అపార్ట్‌మెంట్, ఇతర కాలనీ ఏర్పాటు అనంతరం ఇళ్ళను నిర్మించుకున్న యజమానులు కేసు వేశారని, కాగా గత వారం రోజుల నుంచి జిఎంహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులు ఇళ్ళను కూల్చివేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇళ్ళను కూల్చివేస్తే పేదలమైన తమకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళు, ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ సానుకూలంగా స్పందించారని, ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి బస్తీవాసులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.జాన్, కె.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు

చిక్కపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఫరెంట్లీ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఎంబిఐడి ఇఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం పదవీబాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఫెడరేషన్ ప్రతి నిధులు కలిసి ఘనంగా సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో సంస్థ కార్యదర్శి పి.రాజశేఖర్, ఉపాధ్యక్షుడు ఆర్.స్వామినాయక్, మహేష్, వినోద్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసి కౌన్సిల్ ఎన్నికల్లో భారీగా అవకతవకలు

ఫార్మ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి



ఒ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ముందు మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి

తార్నాక, డిసెంబర్ 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఫార్మసి కౌన్సిల్ ఎన్నికల్లో భారీ అవకతవకలు జరిగాయని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆకుల సంజయ్ రెడ్డి సొసైటీ సభ్యులతో కలిసి ఒ.యూ ఆర్ట్స్‌కాలేజ్ వద్ద శుక్రవారం మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించడంలో విఫలమైన ఆయుష్ డైరెక్టర్ హారిచందనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిసిఐ సర్టిఫికెట్ ఫోస్టు ద్వార చేరుతుంది కాని పోస్టల్ బ్యాలెట్ మాత్రమం చేరదా అని ప్రశ్నించారు. 20వేల పోస్టల్ బ్యాలెట్‌లో 6500 రిజెక్ట్ చేయడానికి కారణాలు ఏమిటని ప్రశ్నించారు. ఆయుష్ విభాగం, తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌లో అనేక అవకతవకులు జరుగుతున్నాయని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవకతవకలకు పాల్పడుతూ పూర్తిగా విఫలమైన రిటర్నింగ్ అధికారి, ఆయుష్ డైరెక్టర్ దాసరి హారిచందన, కార్యాలయ సిబ్బంది అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని సంజయ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిఎ రాష్ట్ర అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, తేజావత్ శివకుమార్, మాడెం ప్రభాకర్, కన్నె బొయిన శ్రీనివాస్, కుంభం పాటి శ్రీకాంత్, ఎం.సతీష్‌కుమార్ తధితరులు పాల్గొన్నారు.

## అత్యవసర చికిత్స కోసం రూ.లక్ష ఎల్ఓసి అందించిన మేయర్



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌కు చెందిన లాలయ్యకు రూ.లక్ష ఎల్ఓసిని అందజేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, అధ్యక్షుడు సురేష్‌గౌడ్‌లు

నార్సింగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఆసుపత్రిలో అత్యవసర చికిత్స చేయించుకునేందుకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ రూ.లక్ష ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ ఎల్ఓసిని శుక్రవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్‌లు హిమాయత్ సాగర్‌కు చెందిన లాలయ్య భారయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాలయ్య మోకాలి నొప్పితో ఆసుపత్రిలో చేరారని, డబ్బులు పెద్ద మొత్తంలో కావాలని వైద్యులు సూచించడంతో మమ్ములను సంప్రదించారని, మేము ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే రూ.లక్ష ఎల్ఓసిని మంజూరు చేయించారన్నారు. పేదల సమస్యల పట్ల ఇంత వేగంగా స్పందించే గుణం ఉండడం వల్లనే వరుసగా ఆయనను ఇక్కడి ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారన్నారు. ఈ ఎల్ఓ సిని అందుకున్న బాధితులు మాకు ఇంత పెద్ద మొత్తంలో సహాయం చేసినందుకు జీవితాతం ఋణపడి ఉంటామని పేర్కొన్నారు. బాధితులకు ఆదుకోవడంలోనే అసలైన ప్రజా సేవ దాగుందని మహేందర్‌గౌడ్, సురేష్‌గౌడ్‌లు తెలిపారు.

## కన్నుల పండువగా కెడల్‌ఫెస్ట్ గిరిజనోత్సవం

నాంపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త : జానపద గిరిజన సంస్కృతి, సంప్రాదాయాలను పరిరక్షించేందుకు చర్యలు, ప్రదర్శనలు, పరిశోధనలు జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అన్నారు. ఆదివాసీ, దళిత్ ఆర్ట్స్ అండ్ లిటరేచర్ ఉత్సవాలను కెడల్‌ఫెస్ట్ పేరిట శుక్రవారం ఉదయం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని సమావేశమందిరంలో, ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను లాంఛనంగా ప్రారంభించి ఆదివాసీ వస్తు సంస్కృతి అంతరించిపోతున్న తరుణంలో జానపద గిరిజన పరిశోఖులు ఆచార్య జయధీర్ తిరుమల్‌రావు ఆధ్యకళ పేరిట వస్తుప్రదర్శనశాలలను నిర్వహించడం అభినందనీయమని ఆయన్ను అభినందించారు. ఈ సందర్భంగా జయధీర్ మాట్లాడుతూ భారతీయ జానపద గిరిజన ఆదివాసీల సంస్కృతిపై మక్కువతో ఫ్రాన్స్, జర్మనీ దేశాల నుండి వైవిధ్యభరితంగా జరిగే రెండురోజుల కెడల్‌ఫెస్ట్‌లో పాల్గొంటున్న అక్కడి ఆచార్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్మనీలోని నట్టింగంట్రెంట్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నికోల్ ధిమోరో మాట్లాడుతూ ప్రపంచ సంస్కృతి, నాగరికత గ్రామీణమూలాల నుండి వచ్చినదేనని, భవిష్యత్‌తరం దానిపైనే ఆధారపడా ఉందన్నారు. ఫ్రాన్స్‌లోని పాల్‌వెలిరోమాంటో పిల్లర్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జోదిత్‌బరాఖ్ ఆదివాసీ సంస్కృతి ప్రాచీన నాగరికతకు చిహ్నలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, ఆచార్య గిరిజ, ఆచార్య విజయ్‌కుమార్‌లతోపాటు జానపద గిరిజన ఆదివాసీ కళాకారులు పాల్గొన్నారు. రెండురోజుల ఆధ్యకళ ఆర్ట్ ప్రదర్శన రేపు 10నుండి రాత్రి 7గంటల వరకు ఔత్సాహికుల కోసం తెరచివుంటుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం వివిధ అంశాలపై సదస్సులు జరిగాయి.




బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలోని 18వ వార్డులో వీధి కుక్కల సమస్యను, మిగిలి పోయిన రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం ఇస్తున్న కార్పోరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్

## నేడు సాలార్‌జంగ్ మ్యూజియం 73వ వ్యవస్థాపక దినోత్సవం

సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ఫోటో ప్రదర్శన



చార్మినార్,డిసెంబరు 15 ప్రభాతవార్త : సాలార్‌జంగ్ మ్యూజియం ప్రపంచంలోనే అద్భుతమైన కళాఖండాలకు నిలయంగా ఎంతగానో ప్రసిద్ది చెందింది.పర్యాటకులకు సాలార్‌జంగ్ మ్యూజియంలో కళాఖండాలను తిలకించటానికి రెండు కళ్లు చాలవు.నిత్యం వేలాది మంది పర్యాటకులతో సాలార్‌జంగ్ మ్యూజియం కళకళలాడుతుంది. మొదటి,రెండవ సాలార్‌జంగ్‌లతో పాటు మూడవ సాలార్‌జంగ్ నవాబ్ మీర్ యూసుఫ్ అలీఖాన్ బహదూర్‌లు కలిసి మన దేశంతో పాటు ప్రపంచంలోని పలు దేశాలు నుంచి అరుదైన ఎంతో అద్భుతమైన దాదాపు 48 వేల కళాఖండాలను సేకరించారు.హైదరాబాద్ పాతబస్తీ మదీనా సమీపంలోని దివాన్‌దేవిడిలో ఏర్పాటు చేసిన మ్యూజియంలోని గ్యాలరీలో ముగ్గురు సాలార్‌జంగ్‌లు సేకరించిన కళాఖండాలను ఏర్పాటు చేశారు.అప్పటి భారత దేశ ప్రధమ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1951వ సంవత్సరం డిసెంబరు నెల 16వ తేదీన దివాన్‌దేవిడిలో సాలార్‌జంగ్ మ్యూజియంను ప్రారంభించారు.కాగా నయాపూల్ మూసీనది ఒడ్డున నిర్మించిన సాలార్‌జంగ్ మ్యూజియం నూతన భవనంలోకి 1968లో దివాన్‌దేవిడి నుంచి అక్కడకు మ్యూజియంను తరలించారు. సాలార్‌జంగ్ మ్యూజియంలోని గ్యాలరీలలో సందర్శకుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన ఇటలీ శిల్ప కళానైపుణ్యంతో రూపొందించిన రెబెక్కా పాలరాతి ముసుగు సుందరి విగ్రహం, ప్రతీ గంటకు గంటలు కొట్టె మ్యూజికల్ గడియారం,డబుల్ స్టాచ్యు విగ్రహాలను తిలకించే సందర్శకులు ఎంతో అనుభూతికి లోనవుతుంటారు.ఆధునిక కళ,పెయింట్ వస్త్రాలు, క్యాంచ విగ్రహాలు,దంతపు శిల్పాలు, ఎంబ్రాయిడరీ,కలప,వాటర్ కలర్ చిత్రాలు, చిన్న పిల్లలు గ్యాలరీలు,చైనా, జపానీస్, యురోపియన్ గ్యాలరీలో పాటు ఇతర గ్యాలరీలలో ఎంతో సుందరమైన కళాఖండాలు ఉన్నాయి.కాగా ప్రతీ సంవత్సరం డిసెంబరు నెల 16వ తేదీన సాలార్‌జంగ్ మ్యూజియం వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు.మ్యూజియం 73వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 16వ తేదీన మ్యూజియంలో ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు.



పాల రాతి రెబెక్కా విగ్రహం, డబుల్ స్టాచ్యు విగ్రహం



## అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తేలేదు

**ఎమ్మెల్యే కెపి వివేకానంద**



మొక్కను నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

కొంపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి అపర్ణ ఫామ్ గ్రోవ్స్ నందు కొంపల్లి మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు ఎడమ సంగీత భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అభినందన సభ కార్యక్రమానికి కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్‌తో పాటు ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అపర్ణ ఫామ్ గ్రోవ్స్ వాసులు ఎమ్మెల్యే కెపి వివేకానందను శాలువాతో సత్కరించి హాట్రిక్ విజయం అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ దాదాపు 15 కోట్ల రూపాయల నిధులతో వాటర్ రిజర్వాయర్, వాటర్ పైప్‌లైన్ నిర్మాణము, వీధి దీపాల ఏర్పాటు వాటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో శివారు మున్సిపాలిటీల అభివృద్ధి చేపడతామన్నారు. అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ గంగయ్యానాయక్, మాజీ ఎంపిపి సన్న కవిత శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్ రవీందర్ యాదవ్, పూజారి వసంత, సీనియర్ నాయకులు జంధా కుమార్, తెల్లా వినోద్, శ్రీకాంత్‌రెడ్డి, జి.సంతోష్‌కుమార్, సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, పి.వాల్‌రాజ్, అజయ్, దుర్గారావు, నాగార్జునరెడ్డి, బాబు, అవని రెసిడెన్సీ అసోసియేషన్ అధ్యక్షులు రమణగౌడ్ పాల్గొన్నారు.

## నాలా పనులను పరిశీలించిన కార్పొరేటర్



రామారావు నగర్‌లో నాలా పనులను పరిశీస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని రామారావు నగర్‌లో రూ.1కోటి 90లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలు నాలా సమస్యతో ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు సహకారంతో ఈ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరిత గతిన పనులు పూర్తిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం బీసి సెల్ అధ్యక్షులు నాగుల సత్యం, ఆవుల సంజీవ, వెంకటరమణ, యోగిరాజు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 18న కర్మన్‌ఘాట్‌లో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణమహోత్సం

శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి



కళ్యాణం కరపత్రం ఆవిష్కరిస్తున్న అనసూయ, వెంకటేశ్వర్లు తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 15,ప్రభాతవార్త: భద్రకాళి సమేత శ్రీవీరభద్రస్వామి కళ్యాణోత్సవాన్ని ఈనెల 18న కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ దేవాలయ సమీపంలోని ఏపిఆర్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి వ్యవస్థాపకురాలు కాసుల అనసూయ, అధ్యక్షులు షాబాద్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కురవి వీరభద్రస్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచిందని, నగరంలోని స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించడం ద్వారా ఇక్కడి భక్తులకు స్వామివారి సేవల చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. కళ్యాణం కోసం నమూన ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేయించామన్నారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కళ్యాణానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసమావేశంలో సమితి ఉపాధ్యక్షులు సింగంశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్, టిపిసిసి ఓబిసి విభాగం ఉపాధ్యక్షులు కట్టెల సుభాష్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బూరం శంకర్, న్యాయ సలహాదారులు వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాపురమణ పురస్కార ప్రదానోత్సవం 2023



బాపురమణ పురస్కారగ్రహీతలతో తనికెళ్ల, నరసింహారావు, అశోక్‌తేజ

నాంపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త : బాపురమణల స్నేహ మెంత గొప్పదంటే స్నేహంలో రెండక్షరాల న్నట్లుగా ఒకక్షరం బాపు, మరో అక్షరం బాపు... అలా వారి స్నేహబంధం స్నేహానికి ప్రతీక అని విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమ ణాచారి అన్నారు. వీరిపేరుమీద ఏర్పడ్డ బాపురమణ అకాడమీలో కూడా ఇద్దరు స్నేహితులుండడం ఇందుకు నిదర్శనంగా భావిస్తున్నానని, ఈ అకాడమీ ద్వారా బాపురమణ పురస్కారాన్ని ఒక చిత్రకారుడికి, ఒక సాహిత్యకారుడికి ప్రదానంచేయడం సారస్వత మూర్తులకు, అభిమానులకు, ప్రియులకు, సారస్వతాన్ని కోరే ప్రతీఒక్కరికీ ఆనందంగా ఉందని, ఈ వేదిక బాపు, ముళ్లపూడి వెంకటరమణలను తలచు కొంటుందని, బాపురమణలు ఎలాగో బ్నిం సుబ్బరాజులు, ఆత్రేయపురం హైదరాబాద్‌లు ఆ ఇద్దరు వ్యక్తుల చిహ్నంగా, స్నేహానికి లాంఛనంగా, గుర్తుగా ఈ పురస్కారమివ్వడం చాలా ఆనందకర మని పురస్కారగ్రహీతలకు శుభాభినందనలు, నిర్వాహకులు బ్నిం, సుబ్బరాలకు అభినందనలు సందేశంలో తెలిపారు. బాపురమణ అకాడమీ ఆత్రేయపురం, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మశ్రీ బాపు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ముఖ్యఅతిథులుగా తనికెళ్ళ భరణి, రేలంగి నరసింహారావు, సుద్దాల అశోక్‌తేజ, రాజీవ్ కనకాల, వల్లీశ్వర్, పద్మిని, ఆనంద్ గడప, గాయత్రి భార్గవి, కళారత్న బ్నిం, సంస్థ ప్రధాన కార్యదర్శి కళామిత్ర వేగిరాజు సుబ్బరాజు తదితరులు ప్రముఖ చిత్రకారుడు డా. ఏలే లక్ష్మణ్, ప్రముఖ రచయిత మాడభూషి దివాకరబాబులను ఘనంగా సత్కరించి ఏలే లక్ష్మణ్‌కు బాపు, దివాకరబాబుకు రమణ పురస్కారం ప్రదానంచేసి ఎంతగానో అభినందించి బాపు రమణల గురించి ప్రసంగించారు. సుబ్బరాజు స్వాగతోపన్యాసంలో గత 8 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ ఇది 9వ సంవత్సరమని, ప్రతీ సంవత్సరం బాపురమణల పురస్కారగ్రహీతల వివరాలు, కార్యక్రమ నేపథ్యాన్ని సవివరపరిచారు. అనంతరం అతిథులు చేతులమీదుగా నాలుగు పుస్తకాలను ఆవిష్కరించి అంకితమొనర్చారు.

## ఆసుపత్రిని సందర్శించిన గుజరాత్, యూపీ డాక్టర్ల బృందం

షాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ నుండి నేషనల్ క్వాలిటీ ఆస్సూరెన్స్ నిమిత్తం ఉత్తర్‌ప్రదేశ్ నుండి డాక్టర్ రాజేష్‌పటేల్, గుజరాత్ నుండి డాక్టర్ శ్రీధర్‌రావు శుక్రవారం మండల పరిధిలోని చందన్‌వెళ్లి ప్రాథమిక ఆసుపత్రిని సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు ఏవిధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మౌళిక వసతులు, రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు.

**షాబాద్ ప్రాథమిక ఆసుపత్రికి మహర్దశ**.. కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న షాబాద్ ప్రాథమిక ఆసుపత్రికి మహర్దశ రాబోతుంది. సెర్చ్ సంస్థ ద్వారా షాబాద్ ఆసుపత్రికి కావాల్సిన మరమ్మత్తులు, నూతన హంగులతో ఆదునీకరణ చేయడానికి ఈసంస్థ ముందుకువచ్చింది. శుక్రవారం జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు, డిప్యూటి డీఎంహెచ్‌వో దామోదర్, ఎంపీడీవో అనురాధ, సర్పంచ్ తమ్మలి సుబ్రమణేశ్వరీరవీందర్‌లు ఆసుపత్రిని సందర్శించి మరమ్మత్తులు ఎక్కడెక్కడ చేయాలని వారు పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... షాబాద్ ప్రాథమిక ఆసుపత్రిని అన్ని హంగులతో సుందరీకరణ చేసేందుకు సెర్చ్ సంస్థ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వరలక్ష్మి, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలివేస్తున్న ప్రాంతాలు

నిజాంపేట్, డిసెంబర్ 15, ప్రభాతవార్త: నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు 33/11 కెవి ప్రశాంతి హిల్స్ సబ్ స్టేషన్ నుండి 11 కెవి శ్రీనివాస కాలనీ ఫీడర్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 11 కెవి ప్రశాంతి హిల్స్ ఫీడర్ యొక్క నిర్వహణ, ట్రీ ట్రిమ్మింగ్, నిజాంపేట్ సెక్షన్ ఆధ్వర్యంలో ఉన్నందున ఈ క్రింది ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది. అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ ్నం 1 గంటల వరకు 191 కాలనీ ఎన్టీఆర్ నగర్, శ్రీనివాస్ నగర్ కాలనీ, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మధురనగర్, ప్రశాంతి హిల్స్ కాలనీలలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని నిజాంపేట్ సెక్షన్ ఏఈ రాకేస్ కోరారు.

## నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదు

సిఈఓ మధుకర్ నాయక్



కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న ఇంజనీర్లు

కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు,అక్రమ కట్టడాలను చేపడితే ఎంతటివారినైనా సహించేది లేదని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ హెచ్చరించారు. సిబ్బంది అసెంబ్లీ ఎన్నికల్లో నిమగ్నమైనందు వల్ల ఇదే అదునుగా భావించుకున్న కొందరు వ్యక్తులు బోర్డు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు చేపట్టడంతో విషయం తెలుసుకున్న బోర్డు ఇంజనీర్లు సిఈఓ ఆదేశాల మేరకు రెండు రోజుల నుంచి బొల్లారం,మహేంద్రహిల్స్, ధనలక్ష్మి కాలనీ, వెస్ట్ మారేడ్‌పల్లి ఎల్ఐసీ కాలనీ, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా వెలసిన అక్రమ కట్టడాలను ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జేసిబి సహాయంతో కూల్చివేశారు.

## కెసిఆర్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పరామర్శిస్తున్న మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ఇటీవల ప్రమాద వశాత్తు గాయాలయిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆసుపత్రిలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పి.విష్ణు వర్ధన్‌రెడ్డి పరామర్శించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని తిరిగి ప్రజలకు సేవలు అందించేందుకు కేసీఆర్ కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15, ప్రభాత వార్త: ఈ నెల 23 వ తేదిన జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణుమాధవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో శుక్రవారం సింగరేణి వెల్ఫేర్ అసోసియేషన్ జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ డిసెంబర్ 23 వ తేది నాటికి సింగరేణి సంస్థ ఆవిర్భావించి 134 సంవత్సరాలు అవుతుందని అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగోల్‌లో ఉదయం పది గంటల నుండి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రిటైర్టు కార్మికులతో పాటు సింగరేణి సంస్థ ఉద్యోగులు సైతం హాజరుకావాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో కె. బీరయ్య, బంగారి రాజయ్య, సుద్దాల లక్ష్మినారాయణ, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, చుక్కల నర్సయ్య, బి. మల్లయ్య, బాల్‌రెడ్డి, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ కట్టడాల కూల్చివేత

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15, ప్రభాత వార్త: ఘట్‌కేసర్ మండలంలోని ప్రతాప సింగారంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేసినట్లు మండల రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

## బండ్లగూడలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**



బండ్లగూడలో కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ ఇంటి వద్ద కన్నుల పండువగా జరుగుతున్న అయ్యప్ప స్వామి పూజ

నార్సింగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ చేయించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10.గంటల వరకు బండ్లగూడ పాతగ్రామం శబరిగిరీశుడి మహిమాన్విత భక్తిగీతాలాపనతో మారుమ్రోగింది. ఈ పూజా కార్యక్రమంలో వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొని భక్తి సాగరంలో మునిగి తేలారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తన అనుచరగణంతో వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. స్వాములంతా కలిసి వరుసగా నాలుగోసారి విజయం సాధించినందుకు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. మేయర్ కుమారుడు బుర్ర వినయ్‌గౌడ్ హరిహర తనయుడు అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు కటిక నేలపై పవళిస్తూ, ఉదయం, సాయంత్రం చన్నీటి స్నానాలు చేస్తూ, ఖచ్చితమైన నియమాలను పాటిస్తూ మండల పూజలు చేస్తున్నారని తెలిపారు. కాలంతో సమానంగా పరుగులు తీస్తున్న నేటి రోజుల్లో యువకులు 40.రోజుల పాటు కఠినమైన నియమాలను పాటిస్తూ అయ్యప్ప మాలలు ధరించడం గర్వంగా ఉందన్నారు. ఆధ్మాతికతకు పుట నిల్లయిన మన దేశంలో యువత తిరిగి మన సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీఠ వేస్తుండడం శుభ పరిణామమన్నారు. పెద్దలంతా నిత్యం దేవాలయాలకు వెళ్తూ పిల్లలను సైతం వెంట తీసుకెళ్లాలని తెలిపారు. పెద్దలను చూసి చిన్నారులు నేర్చుకుంటారని పేర్కొన్నారు. అనంతరం జరిగిన అన్నదానంలో పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు. బండ్లగూడ పాత గ్రామంలో ఎక్కడ చూసినా అయ్యప్ప స్వాములు, భక్తజన సందోహమే కనిపించింది. కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు భక్తులు పాల్గొని హరిహర తనయుడి కరుణా, కటాక్షాలకు పాత్రులయ్యారు.

## అభివృద్ధి పనులలో వేగం పెంచాలి : కమిషనర్



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కమీషనర్ బి.శరత్‌చంద్ర

నార్సింగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఎన్నికల కోడ్ కారణంగా నత్త నడకన సాగిన అభివృద్ధి పనులలో వేగం పెంచాలని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బి.శరత్‌చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర మాట్లాడుతూ బిల్ కలెక్టర్లు తమకు అప్పగించిన ఇంటి పన్ను టార్గెట్‌లను త్వరగా చేరుకోవాలని ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. మొండి బకాయిదారులుంటే నోటీసులు కూడా ఇవ్వాలని సూచించారు. అలాగే సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి పనులు, వీధి దీపాల వంటి పనులను వేగంగా పూర్తి చేయా లన్నారు. కార్పొరేషన్‌లో ఎక్కడా కూడా ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎవరికి అప్పగించిన పనులను వారు సకాలంలో పూర్తి చేయడంపై శ్రద్ధ వహించాలన్నారు. పారిశుద్యం సమస్య తలెత్తకుండా మరింత పకడ్బంధీగా విధులు నిర్వహించాలని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ శివానంద్, డిఇ యాదయ్య, ఏఈ రాజ్‌కుమార్, ఆర్ఓ నిర్మల, ఆర్.ఐ జగన్‌మోహన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నా విజయం ప్రజలకు అంకితం

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాతో సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరి సహకారం, సమిష్టి కృషితోనే తాను సనత్‌నగర్ నియోజవకర్గం నుండి భారీ మెజార్టీతో శాసనసభ్యుడిగా గెలుపొందానని, ఈ విజయం నియోజకవర్గ ప్రజలకు అంకితమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం అమీర్‌పేటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిల్లు భాయ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఏర్పాటు చేసిన గెట్ టు టెదర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన గెలుపు కోసం ఎంతో శ్రమించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. మీకు ఏ అవసరం వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటాననే విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. అనంతరం పలువురు ఆశా వర్కర్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే పలువురు యువకులకు రెయిన్‌కోట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు మధు, బాగిందర్‌సింగ్, సుమిత్ సింగ్, కూతురు నర్సింహా, ప్రవీణ్‌రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, హరిసింగ్, రాజేశ్వరి, అనిత, లక్ష్మీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మధుర గాయకుడు అమలాపురం కన్నారావు

**దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ పాలకుర్తి మధుసూదన్‌రావు**

చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త: రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సినీ, భక్తి గీతాలు, ఆకాశవాణి, దూరదర్శన్ 'ఎ'గ్రేడ్ గాయకుడు, మధురగాయకమౌళి డాక్టర్ అమలాపురం కన్నారావును ఘనంగా సత్కరించే కార్యక్రమం నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి. ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ పాలకుర్తి మధుసూధన్‌రావు హాజరై కన్నారావును సత్కరించి ప్రసంగించారు. దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా 'ఘనాఘన గాయక' పేరుతో ఘంటసాల సినీ యుగళ గీత విభావరి కార్యక్రమంలో ఎం.వి.రమణకుమారి. ఎం.వి.సుబ్బలక్ష్మి సారధ్యంలో గాయనీ గాయకులు అంబాదాస్, మోహనకృష్ణ, చంద్రశేఖర్, వేణుగోపాలాచారి, కనక, సిహెచ్.లక్ష్మీశాంతి, శైలజ, లలిత, గంటి రాజశ్రీ తదితరులు అద్భుతంగా గానం చేశారు.

**IN THE COURT OF XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: SECUNDERABAD**
**O.S.NO. 985 OF 2023**

**Between:**
**Ganore Venkatram** and 4 Others ...Plaintiffs
**AND**
**1. The Tahasildar,** Secunderabad Mandal, Secunderabad District.
**2. All Concerned** ...Defendants

To,
**ALL CONCERNED**

Whereas the plaintiffs have filed the above suit for Declaration declaring that the plaintiffs are the Legal Heirs and Successors of LATE SRI GANORE GANGARAM, who died intestate on 26.08.2019. Against you and others and said suit stands posted to **18-12-2023** for the claims/objections. Hence if any person or persons having any claims/objections, they may appear before the above Hon'ble Court on **18-12-2023** at 10.30am, either in person or through an Advocate. Failing which the matters will be decided basing on the documents available on record.

**(BY COURT ORDER)**
Sd/- **A.VENKATESH,**
**Advocate,**
D.No: 10-5-779/18/B, Venkat Nagar, Thukarm Gate, East marredpally, Hyderabad.
Cell: 9700226120
**COUNCIL FOR PLAINTIFFS**

**IN THE COURT OF THE HON'BLE Principal Junior Civil Judge, Uppal cum IV AMM AT: L.B. Nagar**

**O.S. No. 836 of 2023**
**Between:**
**K. Rama Krishna Reddy & another ...Plaintiffs**
**AND**
**ALL CONCERNED ...Respondents**

Please take Notice that anyone concerned in the above O.S. No. 836 of 2023, for declaration of civil death and legal heirs, the case is posted for your appearance in the above Suit on 18-01-2024.

If you fail to attend before the Hon'ble Court in the above suit on 18-01-2024 at 10:30 A.M. the matter will be decided Exparte.

By order of the Hon'ble Principal Junior Civil Judge, Uppal cum IV AMM, AT: L.B. Nagar

**J. STANLEY**
**H. No. 2-10, Bhavani Nagar, ADVOCATE, B.Com, L.L.B**
**Malkajgiri, Hyderabad 500047.**
**Cell no: 9848115765**
**Malkajgiri , Date: 15-12-2023**

**PUBLIC NOTICE**

The public in general are hereby informed that my client **Sujal Navare S/o. Ashok Kumar Navare,** R/o. H.No. 18-4-256/C, Inside Aliyabad, Hyderabad-53, intending to purchase the Back Portion of House bearing No.19-3-954 and 955, admeasuring 57.00 sq.yards or equivalent to 47.165 sq.mtrs, (out of 155.12 sq.yards), situated at Sham sheergunj, Hyderabad and accordingly he entered into an Agreement of Sale dated 22-06-2023 with **Mr. PURUSHOTHAM GARG** S/o. Late Bankatlal Garg, dated: 22-06-2023 and paid the substantial amount as an advance sale consideration.
That if anybody has got any objection or claim of any nature against the above sale transaction, may contact the undersigned within a (7) days from the date of publication of this Notice with supporting original documents in support of your claim if any. Failing; which my client shall proceed to complete the sale transaction and thereafter no claims shall be entertained under any circumstances.

**Sd/- HIMANSHU SHINDE**
**Advocate**
**Cell: 9989141266, 8591485805**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD, 3rd Floor, Triveni Complex, Abids, Hyderabad - 500 001**

**OA. NO. 683 OF 2023**
**SUMMONS**

**Between:**
**Bank of Baroda, Hanuman Nagar Branch Rep. by its Sr. Branch Manager, D.No.8-3/1, Hanuman Nagar, Dilsuk Nagar Ranga Reddy District - 500 060 ...Applicant**
**AND**
**Alluri Sudheer Raju, S/o. A. Srinivasa Raju, Age: 30 Yrs Occ: Accountant, Gender: Male, R/o. Flat No -2, S.P. Road, Road No.5, Himapuri Colony, Mansoorabad, Ph No. 9989199023**
**L.B Nagar, Hyderabad - 500 068 ...Defendant**

Please take the summons in the above O.A. No.683 of 2023 filed by the applicant for recovery of money of Rs.21,18,156.10/- against you. The Hon'ble Tribunal has ordered summons to you by way of paper publications in "VARTHA" daily news paper and posted matter to 10-01-2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the Defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 10-01-2024. at 10:30 A.M. at Debts Recovery Tribunal-II, I Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001 in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the application will be heard and determined in your absence.

**By Order of the Tribunal**
**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-2, HYDERABAD**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II, 5th FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**

**O.A. NO.350 OF 2023**
**SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBT RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993**

**Between:**
**South Indian Bank Ltd. .... Applicant**
**And**
**Ajay Kumar Soni And Others .....Defendants**
**To,**
**1. Mr. Ajay Kumar Soni**
**R/o H.No.15-2-182, Maharaj Gunj,Gowliguda, Hyderabad-500 012 (Defendant No.1)**
**2. Mr. Subash Soni**
**R/o H.No.15-2-182, Maharaj Gunj, Gowliguda, Hyderabad-500 012 (Defendant No.2)**
**3)Ms. Rinki Soni, R/o H.No.15-2-182, Maharaj Gunj, Gowliguda, Hyderabad-500 012 (Defendant No.3)**
**4) Ms. Monika Soni, R/o H.No.15-2-182, Maharaj Gunj, Gowliguda, Hyderabad-500 012 (Defendant No.4)**

Please take the summons in the above O.A. No.350 of 2023 filed by the applicant for recovery of money of Rs.1,43,64,514.34Ps against you. The Hon'ble Tribunal has ordered summons to you by way of paper publications in "VARTHA" daily news paper and posted matter to 16-01-2024. In accordance with sub-section (4) of section 19 of the Act, you, the Defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 16-01-2024 at 10:30 A.M. at Debts Recovery Tribunal-II, I Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001 in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the application will be heard and determined in your absence.
Given under my Hand and Seal of the Tribunal on this the 14th day of December, 2023,

**By Order of the Tribunal**
**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-2, HYDERABAD**

# ఎన్నికల్లో ఆదరించారు.. ఆడబిడ్డగా అందుబాటులో ఉంటా...



సబితమ్మకు తుల్జా భవానీ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేస్తున్న మధుసూదన్‌రావు

**సరూర్‌నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో నేను చేసిన అభివృద్ధిని.. ప్రజా సంక్షేమాన్ని గుర్తించారు... ఈ ఎన్నికల్లో పట్టం కట్టారు.. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.. బాధ్యతగా పని చేస్తా.. ఏ అవసరంగా ఉన్నా, సమస్య ఉన్నా ఆడబిడ్డగా అందుబాటులో ఉండి అండగా ఉంటానని నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ ఎస్‌వైఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను మూడు పర్యాయాలు పోటీ చేసిన నేపథ్యంలో ప్రతి సారి మెజార్టీతో పెంచి ఈ సారి ఏకంగా భారీ మెజార్టీ ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే సబితమ్మ తప్పనిసరిగా ఎమ్మెల్యేగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియోజకవర్గంలో ప్రజల గొంతుకంగా ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని ఆమె స్పష్టం చేశారు. ముమ్ముందు ప్రతి కాలనీకి వచ్చి ప్రజలను కలుస్తూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు ఈ విధంగానే బిఆర్‌ఎస్‌కు అండగా ఉండాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో కెసిఆర్ త్వరితగతిన కోలుకొని ప్రజలమధ్యకు రావాలని ఆమె ఆకాంక్షించారు.

**సబితమ్మకు ఘన సన్మానం.. తుల్జా భవానీ జ్ఞాపిక అందజేత**

ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన సబితా ఇంద్రారెడ్డిని కాలనీ సంక్షేమ సంఘాలు, నాయకులు, కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఆమె సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఓల్డ్ బాలాజీనగర్ కాలనీ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్‌రావు సబితా ఇంద్రారెడ్డికి ఆమె ఇష్ట దైవమైన తుల్జాభవానీ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల కార్యవర్గాలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఈ నెల 17నుండి శ్రీ అండాళ్ నిలయంలో 37వ తిరుప్పావై ప్రవచనోత్సవాలు

**మలక్‌పేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** మూసారాంబాగ్‌లోని శ్రీ అండాళ్ నిలయంలో ఈ నెల 17వ తేదీనుండి 37వ తిరుప్పావై ప్రవచనోత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకురాలు ఎ.లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలనుండి 8గంటల వరకు శ్రీమాన్ అప్పన్ కందాడై పెరుమాళ్లాచార్యస్వామి వారి తిరుప్పావై ప్రవచనాలు ఉంటాయన్నారు. ఈ నెల 23వ తేదీ శనివారం వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం, జనవరి 2వ తేదీ మంగళవారం సౌభాగ్యవతులైన అండాల్ నిలయం భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, తాంబూల వితరణ కార్యక్రమం, 5వతేదీ శుక్రవారం మాతృశ్రీ రిందాదేవి తిరు నక్షత్రం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం సాయంత్రం రదిండా శరణ్య నాట్యమండలి శ్రీమతి యశోద బృందంతో నాట్య ప్రదర్శన, 9వతేదీ మంగళవారం ఆండాళ్‌నిలయంలో దీపోత్సవం, 12వ తేదీన ఆండాళ్ తల్లికి నీరాటోత్సవం, అనంతరం 108వెండి గంగాళములతో అక్కార వడిశల్ విశేష ప్రసాద నివేదన, వితరణ, 14వ తేదీ ఆదివారం బోగి పండుగ, ఉదయం 10.30గంటలకు గోదా కళ్యాణం ప్రారంభం, సాయంత్రం తిరుప్పావై ఫలశృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి : కొమిరెల్లి



సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చౌకి రవికుమార్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఓల్డ్ మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పటేల్ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం కబంధ హస్తాలనుండి తెలంగాణాను విముక్తి చేసిన స్ఫూర్తి ప్రధాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబిసి సెల్ వైస్ ఛైర్మన్ చౌకి రవికుమార్, నాయకులు పాశం రాజేందర్‌యాదవ్, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సామ ప్రభాకర్‌రెడ్డికి మేయర్ పరామర్శ



సామ రాఘవరెడ్డికి నివాళులర్పిస్తున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** పితృ వియోగంలో ఉన్న బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మహేశ్వరం నియోజకవర్గం బి-బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సామ ప్రభాకర్‌రెడ్డిని మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరామర్శించారు. బడంగ్‌పేట్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన ప్రభాకర్‌రెడ్డి తండ్రి సామ రాఘవరెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఆమె నివాళులర్పించిన అనంతరం ప్రభాకర్‌రెడ్డితో పాటు యువజన కాంగ్రెస్ నాయకుడు సామ వరుణ్‌రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, మర్రి తిరుపతిరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## యువత రక్తదానం చేయాలి : భార్గవరాజు



రక్తదానం చేస్తున్న అవంతి కళాశాల విద్యార్థులు

**మలక్‌పేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ భార్గవరాజు, హెచ్‌డిశ్రీవిసి సీనియర్ మేనేజర్ పాండురంగ విఠల్‌లు పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లోని అవంతి పిజి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒక వ్యక్తి రక్తదానం చేయడంవలన సుమారు 10ప్రాణాలు నిలబడతాయన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని అన్నారు. తమ కళాశాల విద్యార్థులలో సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులు పండ్లు, పళ్ల రసాలతోపాటు బ్యాంకు తరపున బ్యాగులను అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జి మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



కార్తికేయనగర్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, శాంతిశేఖర్

**నాచారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** నాచారం డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రూ. 80లక్షల వ్యయంతో కార్తికేయనగర్ ప్రధాన రోడ్డుపై ఉన్న పెద్ద నాలాపై ఏర్పాటు చేసిన బ్రిడ్జిని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ స్థానికులకు ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను తొందరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన ఇప్పటికే రూ.94 లక్షల నిధులు మంజూరయ్యాయని టెండర్ కూడా అయ్యిందని కార్పొరేటర్ ఎర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ లింగా రావు, వర్క్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, డివిజన్ నాయకులతో పాటు కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసి హమాలీలకు పాత ధరలనే కొనసాగించాలి : మారుతి



ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మారుతి తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** హమాలీలకు పాత కూలీ ధరలనే కొనసాగించాలని టిఎస్‌ఆర్‌టిసి లైసెన్స్ పోర్టల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కారింగుల మారుతి పేర్కొన్నారు. ఈ మేరకు ప్రగతిభవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలకాలంగా కూలీలుగా పని చేసున్నామని, కాగా ఆర్టీసి అధికారులు నూతన ధరలు అమలు చేయడం జరిగిందని, నూతన ధరల వలన మా జీవితాలు అత్యంత దయనీయ స్థితికి చేరకుంటాయని ఆవేదన వ్యక్తం చేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీల కూలి ధరలను రూ. 10 నుండి 15 రూపాయలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.దాసు, ప్రధాన కార్యదర్శి తుమ్మ సత్యనారాయణ తదితులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం చంద్రశేఖర్‌రావుకు బిఆర్‌ఎస్ నేత జితేందర్‌రెడ్డి పరామర్శ



మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శిస్తున్న బిఆర్‌ఎస్ నేత జితేందర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్‌ను ఉప్పల్ బిఆర్‌ఎస్ సీనియర్ నేత పూడూరి జితేందర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సిఎం కెసిఆర్‌ను ఆయన పరామర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పి.జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని. త్వరగా కోలుకుని తిరిగి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణలో మళ్లీ బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

**ఎల్‌బినగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు మహిళ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ జన్మదినం సందర్భంగా శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురికి పండ్లు పంపిణీ చేశారు. మధుయాష్కి జన్మదినాన్ని పురస్కరించుకొని చీరలు పంపిణీ చేసినట్లు శశిధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వేణుగోపాల్‌యాదవ్, టి.గోవర్ధన్, వై.రామికోటి, ఆర్.కౌశిక్, భాస్కర్, సచిన్, జితేందర్, దయాకర్‌రెడ్డి,శంకర్ పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సలహా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : మధుయాష్కీ




సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కి గౌడ్

**ఎల్‌బినగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ఉచిత న్యాయ సలహాకేంద్రం సేవలు వినియోగించుకోవాలని మాజీ ఎంపి, కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ మధుయాష్కీగౌడ్ కోరారు. కొత్తపేట డివిజన్ శివపురికాలనీలో మధుయాష్కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ ఉచిత న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఇక్కడి ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ సలహా కేంద్రం నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. న్యాయ సలహా కేంద్రం ఫోన్ నంబర్లు అందరికి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ న్యాయ సలహా కేంద్రంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య, ప్రతి శనివారం ఉదయం 11గంటలనుంచి 1 గంటలవరకు న్యాయ నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ సదవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ న్యాయ సలహా కేంద్రాన్ని హైకోర్టు న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకట్‌యాదవ్ సమన్వయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి శ్రీనివాస్, ప్రదీప్, ఊర్మిళ, లక్ష్మి పాల్గొన్నారు.

## కొత్తపేట డివిజన్‌లో ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండాలి : పవన్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్‌బినగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ కార్మికులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో సానిటైజేషన్, రాంకీ సంస్థ సూపర్వైజర్లతో శుక్రవారం పవన్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో ఎక్కడ కూడా చెత్త కుప్పలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి గల్లీ వుద్చేలా చూడాలన్నారు. చెత్త వేసే డంపింగ్ పాయింట్లను ప్రజలకు ఇబ్బంది కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం పనికిరాదన్నారు. ఈ సమావేశంలో సానిటైజేషన్ బుచ్చయ్య, లక్ష్మయ్య, ప్రేమ్, చిరంజీవి, రాజురెడ్డి, శివ, అఖిల్, దయాకర్, విజయ భారతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంవిఎస్ఆర్ కాలేజీలో అడ్వాన్స్‌డ్ కంప్యూటేషనల్‌పై అంతర్జాతీయ సదస్సు



సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఇస్రో డైరెక్టర్ తదితరులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటైన నాదర్‌గుల్‌లోని ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం అడ్వాన్స్‌డ్ ఇన్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ (ఐసిఎసిఐ 2023) పై ప్రథమ అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తిరుమనంతపురం ఇస్రో ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ వి.అశోక్‌కుమార్, గౌరవ అతిథులుగా ఆర్‌సిఐ డైరెక్టర్ డాక్టర్ గౌతమ్‌మహాపాత్ర, హైదరాబాద్ కీ నోట్ స్పీకర్ డాక్టర్ పరాగ్ కులకర్ణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ అధునాతక శాస్త్ర సాంకేతికతల గురించి వివరించారు. ఈ సదస్సులో కాలేజీ ఛైర్మన్ డాక్టర్ కెపి శ్రీనివాసరావు, వైస్‌ఛైర్మన్ కశ్యప్, కార్యదర్శి కృష్ణకుమార్, సహకార్యదర్శి వాసుదేవరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌జిఎస్ మూర్తిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు : కార్పొరేటర్లు



సర్దార్ వల్లబాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన తదితరులు

**రామంతాపూర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. రామంతాపూర్ ప్రధాన రహదారిలోని సర్దార్ వల్లబాయ్‌పటేల్ విగ్రహానికి శుక్రవారం బిజెపి కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్దార్ వల్లబాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లబాయ్‌పటేల్ దేశానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గద్దం సాయికిరణ్, సంజయ్‌పటేల్, చెల్లోజు ఎల్లాచారి, ఎం.జగదీష్, తుమ్మల రవి, లింగం, పలుగుల అంజయ్య, నరసింహరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మూసి నది ప్రక్షాళన : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



శుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** మూసినది ప్రక్షాళన చేసి భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరికాలనీలోని ఎస్‌టీపీ ప్లాంట్‌లో జరుగుతున్న మురుగునీటి శుద్ధి కేంద్రంలోని అధికారులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పహాడిషరీఫ్ నుంచి ఉస్మానియా హాస్పిటల్ వరకు సేవరేజ్ ఇక్కడికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే సేవరేజ్ మూసిలో కలవకుండా ట్రీట్మెంట్ ప్లాంట్‌కు డైవర్ట్ చేసి అక్కడ ట్రీట్మెంట్ చేసి స్వచ్ఛమైన నీటిని మూసిలోకి వదలడం జరుగుతుందని తెలిపారు. మూసినది ప్రక్షాళనలో భాగంగా పనులు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో మురికి కాలువల్లో సేవరేజ్ కలవకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని మిగిలిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యమని తెలిపారు.

## మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జెఏసీ వెంకన్న

**మల్కాజిగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** మల్కాజిగిరి నియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌పార్టీ ఆవిర్భావంనుంచి పని చేసిన సీనియర్ నాయకులందరికీ సముచిత స్థానం కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజిగిరి సీనియర్ నాయకుడు జేఏసీ వెంకన్న ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారంకోసం అహర్నిశలు అందరూ పాటుపడాలన్నారు. సీనియర్లు సీనియర్ నాయకులు కార్పొరేటర్లు అందరి సమన్వయంతో మల్కాజిగిరి పెండింగ్ సమస్యలన్నిటిని పూర్తి చేసి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలందరికీ అందేలా ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో పర్యటించి ప్రజాసమస్యలను పరిష్కరిస్తామన్నారు. సీనియర్ నాయకులకు భవిష్యత్తులో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

## హబ్సిగూడ శ్రీ కోదండరామస్వామి ఆలయ కమిటి ఏకగ్రీవ ఎన్నిక



హబ్సిగూడ శ్రీ కోదండరామస్వామి ఆలయ కమిటి నూతన కార్యవర్గ సభ్యులు

**ఉప్పల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** హబ్సిగూడ శ్రీ కోదండరామస్వామి దేవాలయం కమిటి కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటి చైర్మన్‌గా ఎ.యాదవరెడ్డి, అధ్యక్షునిగా కె.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.వి.రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా రొండ్ల దామోదర్‌రెడ్డి, ఎం.సుధాకర్ రెడ్డి, ఎం.రంజిత్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఎ.శిరీష్‌రెడ్డి, ఎం.భద్రారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి.భానుసత్య శివరామ్, జి.సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా బి.కె.స్వామి, అడ్వయిజర్లుగా కె.అశోక్‌రెడ్డి, కె.దామోదర్ రెడ్డి, వి.నరసింహ, ఇసి మెంబర్లుగా ఎం.ప్రదీప్‌రెడ్డి, జి.రవీందర్‌రెడ్డి, ఎం.అరవింద్‌రెడ్డి, జె.వెంకటేశ్వరరెడ్డి, బి.కొండల్‌రెడ్డి, సంజయ్‌సేతియా, టి.ధర్మారెడ్డి, జి.కరుణాకర్‌రెడ్డి, టి.సురేందర్‌రెడ్డిలు ఎన్నికైనట్లు కమిటి నేతలు తెలిపారు. హబ్సిగూడ స్ట్రీట్‌నెం.8లోని శ్రీ కోదండ రామాలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులు చేస్తున్న ధర్నాకు కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్ మద్దతు



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, ఆటో కార్మికులు

**ఎల్‌బినగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలకు లబ్ది జరుగుతోందని ఆటో కార్మికులు వీధిన పడే పరిస్థితులు నెలకొన్నాయని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వివిధ ఆటో సంఘాల నాయకులు చైతన్యపురిలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులకు మద్దతుగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, గడ్డిఅన్నారం డివిజన్ బిజెపి అధ్యక్షుడు దాసరి జయప్రకాష్ పలువురు బిజెపి నాయకులు ధర్నా కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు సంఘీభావం పలుకుతూ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, కార్మికుల కుటుంబాలకు అవసరమైన విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రావణ్, సతీష్, మురళీ, గిరీష్, ఆటో సంఘాల నాయకులు కేశవ్, రూప్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

## అల్మాస్‌గూడలో సిసి రోడ్డు నిర్మాణ పనులు : మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 25వ డివిజన్ అల్మాస్‌గూడ ఆర్‌విఆర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను శుక్రవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. కార్పొరేషన్ ఎఇఇ వినీల్‌గౌడ్‌తో కలిసి ఆమె రోడ్డు పనులను పర్యవేక్షించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల కృష్ణ, కాలనీవాసులు పాల్గొనారు.